



పరిశ్రమల ప్రోత్సాహకం కింద
రూ.1.74 కోట్ల సబ్సిడీ

- 108 యూనిట్ల ఏర్పాటుకు ఆమోదం
- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీలో నిర్ణయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహం కింద రూ.1.74 కోట్ల సబ్సిడీ విడుదలకు జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ ఆమోదముద్ర వేసింది. జిల్లాలో 108 సూక్ష్మ , మధ్య తరహా యూనిట్ల ఏర్పాటుకు కూడా అంగీకరించింది. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధ్యక్షతన పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు కొత్త పరిశ్రమలకు, ఇప్పటికే ఉన్న పరిశ్రమలకు రెన్యువల్స్‌కు సంబంధించి 117 అర్జీలు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చాయన్నారు. వీటిలో 108 అర్జీలను ఆమోదించామన్నారు. ఒకవేళ వచ్చిన దరఖాస్తుకు అర్హత లేక తిరస్కరించిన పక్షంలో, తిరస్కరించడానికి గల కారణాన్ని అర్జీదారునికి స్పష్టంగా తెలియ చేయాలని ఆదేశించారు. ఉద్యమ్ పోర్టల్లో ఆన్‌లైన్ ద్వారా ఎంఎస్ఎంఇలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, అలా చేసుకోలేని వారు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా త్వరలో నిర్వహించనున్న సమగ్ర పరిశ్రమ సర్వే ద్వారా తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా 2023-24వ సంవత్సరంలో టార్గెట్ పెంచాలన్నారు. ఇప్పటి వరకు 86 వరకు అనుమతులు మంజూరు కాగా వాటిలో 29 పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల జిఎం ఎన్ఎస్ఆర్‌సిఎం ప్రసాద్, ఆర్‌డిఒ హరిప్రసాద్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి, డిటిసి శ్రీధర్, డిపిఒ నాగరాజు నాయుడు, ఎపిఎంఐపి పిడి ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎపిఐఐసి జెడ్ఎం సోమశేఖర్ రెడ్డి, చేనేత సహాయ సంచాలకులు హరిప్రసాద్, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ ఐ.విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజమహేంద్రనాథ్ పాల్గొన్నారు.

ఖాళీ అవుతున్న పల్లెలు...

- ఆగని వలసలు...
- ఉపాధి పనులు కల్పిస్తామంటున్న అధికారులు
- 'ఉపాధి'తో ఉపయోగం లేదంటున్న కూలీలు

ప్రజాశక్తి - హొళగుంద

జిల్లాలోని పశ్చిమ ప్రాంతం నుంచి వలసలు ఆగడం లేదు. ఈఏడాది సరైన వర్షాల్లేక, పంటలు సరిగ్గా పండక రైతులు నష్టం మూటగట్టుకున్నారు. ఇక చేసేది లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. 'వలస వెళ్లకండి. పనులు కల్పిస్తాం' అని అధికారులు చెబుతున్నారు. 'ఉపాధి హామీ చట్టం కింద పని చేసినా సరైన సమయానికి వేతనాలు రావు. ఎలా బతకాల'ని కూలీలు పేర్కొటున్నారు.

వలసలతో రోజురోజుకూ గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. హొళగుంద నుంచి ఇప్పటికే దాదాపు 200 కుటుంబాలు బెంగళూరు, హైదరాబాద్, గుంటూరు, షాపూర్ తదితర పట్టణాలకు వలస వెళ్లాయి. రెండు రోజుల క్రితం కూడా హొళగుంద బీసీ కాలనీ నుంచి సుమారు 60 కుటుంబాలు వలస వెళ్లాయి. మండలంలోని గజ్జహళ్లి, వందవాగిలి, హెబ్బటం, నెరనికి, నెరనికి తండా గ్రామాల నుంచి గత 15 రోజుల క్రితమే వలస వెళ్లారు. ఈఏడాది పది ఎకరాల పొలం ఉన్న రైతు కుటుంబాలు కూడా వలసబాట పట్టాయి. ఇప్పటివరకు దాదాపు 500 కుటుంబాలు వలస వెళ్లినట్లు అంచనా. 'ఉపాధి పనులు కల్పిస్తాం. గ్రామాలు వదిలి వెళ్లకండి' అని అధికారులు చెబుతున్నారు. 'ఉపాధి పనుల వల్ల మాకు పెద్దగా లాభం లేదు. సరైన సమయానికి వేతనాలు రావు. ఇక్కడే ఉండి ఇబ్బంది పడడం కంటే పట్టణాలకు వెళ్లి పొట్ట నింపుకోవడమే మేల'ని వలస కూలీలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో చేతికొచ్చిన పంటలన్నీ అనావృష్టి వల్ల వర్షం లేక ఎండిపోయాయి. పంట పెట్టుబడి కోసం, ఫర్టిలైజర్ షాపుల్లో, ప్రయివేట్ వ్యక్తుల దగ్గర రైతులు అప్పులు చేశారు. అప్పుల సంగతి అలా ఉంచితే చేతినిండా పని లేకపోవడంతో పూట గడవడం కష్టంగా మారింది. గుంటూరు, బెంగళూరు వంటి సుదూర ప్రాంతాలకు వెళుతున్నారు. పట్టణాల్లో రోజుకు రూ.500 నుంచి 600 వరకు కూలి వస్తుందని, పొట్ట నింపుకోవడమే కాకుండా చిన్న, చిన్న అప్పులు కూడా తీర్చుకోవచ్చని వలస వెళ్తున్నట్లు కూలీలు చెబుతున్నారు.



వలస వెళ్తున్న కూలీలు

సంపాదించడానికి కాదు.. పొట్ట నింపుకోవడానికే వలస...


సంపాదించడానికి కాదు. పొట్ట నింపుకోవడానికి వలస వెళుతున్నామని కూలీలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో కొంతవరకు కూలి పనులున్నా కొందరికి మాత్రమే దొరుకుతోంది. 'ప్రతేడాది ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నాం. ఈ ఏడాది వర్షాల్లేక పంటలు సరిగ్గా పండలేదు. మాకు ఎక్కడ పనులు దొరుకుతాయ'ని కూలీలు వాపోయారు.

సరైన సమయానికి వేతనాలు రావు

అధికారులు హడావిడి చేసి ఉపాధి పనులు కల్పించినా సరైన సమయానికి వేతనాలు రావని, ఉపాధి పనులను నమ్ముకుంటే తమ కుటుంబాల కడుపులు నిండవని కూలీలు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ చట్టంపై తమకు భరోసా లేదని చెబుతున్నారు. పనులు కల్పించిన ఒక్కొక్కరికి రూ.200లకు మించి కూలి పడదని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి ఆ కూలి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి చూస్తున్నామన్నారు. వలస వెళ్లిన దగ్గర ఒక్కొక్కరు రూ.500 నుంచి 600 వరకు సంపాదిస్తామని చెబుతున్నారు.

వర్షాలు కురవక వలస వచ్చాం

- నారాయణప్ప, గజ్జహళ్లి గ్రామం



ఈఏడాది వర్షాల్లేక పంటలన్నీ ఎండిపోయాయి. కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు సిమెంట్ పనులు చేయడానికి వలస వెళ్లాం. అక్కడ ఉంటే రోజూ తిండి దొరకదు. చేసిన అప్పులు కూడా తీరవు. పిల్లాపాపలతో వలస వచ్చాం. ఇక్కడ ఆడవారికి రూ.400, మగవారికి రూ.600 కూలి ఇస్తున్నారు. ప్లాస్టిక్ కవర్‌తో చిన్నగా గుడిసెలు వేసుకుని జీవనం చేస్తున్నాం. తాగడానికి రూ.10 పెట్టి ఫిల్టర్ నీరు తెచ్చుకుంటాం. మమ్మల్ని కూలి పనికి పెట్టుకున్న వారి ఇళ్లలో నీరు తెచ్చుకుని వారానికోసారి స్నానం చేస్తాం. మా బాధను ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు.

పనులు కల్పిస్తాం

- ఎపిఒ భక్తవత్సలం

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ చట్టం ద్వారా పనులు కల్పిస్తాం. ఎవరూ వలస వెళ్లకండి.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల్లో వేగం పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పలు అంశాలపై జిల్లా , మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల కల్పనలో వెనకంజలో నిలిచామన్నారు. ఈ మేరకు ఎంపిడిఒలతో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పరిషత్ సిఇఒను ఆదేశించారు. హౌసింగ్‌లో కూడా పురోగతి తక్కువగా ఉన్నందున అధికారులు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని కోరారు. రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్, ఎల్‌పిఎం జనరేషన్, విలేజ్ సర్వేయర్, విఆర్ఒ లాగిన్‌లలో డేటా ఎంట్రీ తదితర ప్రక్రియలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు కల్పించడంలో సరైన పురోగతి లేదని, అన్ని మండలాల ఎంపిడిఒలతో సమావేశం ఏర్పాటు చేయాలని డ్వామా పిడి, జిల్లా పరిషత్ సిఇఒను కలెక్టర్ ఆదేశించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలో నిర్వహణ
- బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు : డిఇఒ రంగారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాజీ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థుల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలుపాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నెహ్రూ వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన బాలల దినోత్సవం వేడుకల్లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి ఓర్వకల్ మండలంలోని కెజిబివి పాఠశాల సోమయాజ పల్లెలోని పాఠశాలల్లో పాల్గొని మాట్లాడారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధన : ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పలు పాఠశాలలను నిర్వహించిన బాలల దినోత్సవం వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామన్నారు. అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కూడా చర్యలు తీసుకున్నామన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.

గణేష్ నగర్ ఎంపిపిఎస్ పాఠశాలలో : నగరంలోని గణేష్ నగర్ లో ఉన్న మండల పరిషత్ పాఠశాలలో కల్లూరు మండల విద్యాశాఖ అధికారి2 వనజ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల నడుమ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి వనజ కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్య ద్వారానే మెరుగైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందనిఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు.



నివాళులర్పిస్తున్న డిఇఒ వెంటక రంగారెడ్డి

అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభం

-పోస్టర్లను ఆవిష్కరించిన చైర్మన్ విజయ మనోహరి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న చైర్మన్ విజయ మనోహరి

జిల్లాలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా ఈనెల 14నుంచి 20 వరకు జరుపబోయే వారోత్సవాలను మంగళవారం కెడిసిసిబి చైర్మన్ ఎస్‌వి.విజయమనోహరి ప్రారంభించారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా , సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన ముఖ్యనినాదమన్నారు. సహకార సంఘాల పాత్ర సందర్భంగా కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో ఎస్‌వి.విజయ మనోహరి సహకార పతాకాన్ని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ వారు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఖాతాదారులకు అత్యధిక వడ్డీతో 458 రోజుల కాలానికి 'సహకార సంమృద్ధి డిపాజిట్ స్కీంను" ను ఎస్‌వి. విజయ మనోహరి ప్రారంభించారు. నూతన డిపాజిట్ స్కీం ఈనెల 14 నుంచి డిసెంబర్ వరకు వరకు మాత్రమే అమలులో ఉంటుందన్నారు. ఈ డిపాజిట్ చేసిన సాధారణ ఖాతాదారులకు 7.70 శాతం, సీనియర్ సిటిజన్స్‌కు 8.20శాత వడ్డీని చెల్లిస్తామన్నారు. కార్యక్రమానికి పిఐసి మెంబర్లు గుండం సూర్య ప్రకాష్ రెడ్డి , కె. వెంకట రమణా రెడ్డి , ఎం. రాఘవేంద్ర , సీమ సుధాకర్ రెడ్డి , బ్యాంకు సిఇఒ పి. రామాంజనేయులు , జిల్లా సహకార శాఖధికారి ఎన్.రామాంజనేయులు , ఆప్కాబ్ నోడల్ అధికారి, ఆప్కాబ్ డిజిఎం బి. దినేష్ కుమార్ , ఐసిడిపి, సిపిఒ వెంకటకృష్ణ, డిఆర్ఒ ఎస్‌డి. కుమారి నాగలింగేశ్వరి దేవి తదితరులు హాజరయ్యారు. కర్నూలు జిల్లా సహకార బ్యాంకు పిఐసి ఛైర్పర్సన్ ఎస్‌వి.విజయ మనోహరి మాట్లాడుతూ సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యాల గురించి తెలిపారు. ముఖ్యంగా ఈ వారోత్సవాల ద్వారా భవిష్యత్తు సంస్థల విజయ గాథలను ప్రచారం చేయడం, విజయాలను అంచనా వేయుటకు, భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికలను చేయుటకు వీలు కలుగుతుందని తెలిపారు. బ్యాంకు సిబ్బంది, స్కూలు విద్యార్థినిలు సహకార గీతాలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది.

ఎకరాకు రూ.50 లక్షల పరిహారమివ్వాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

చెన్నయ్ నుండి సూరత్‌కు వెళ్లే రోడ్డులో ఎదురూరుఎ దుద్యాల గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులకు ఒక ఎకరాకు రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఎపి. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో రైతులతో జరిగిన సమావేశంలో రామకృష్ణతో , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు భూసేకరణ చట్టం ప్రకారం ప్రొసీజర్ అనుసరించలేదని, రైతులకు నోటీస్ ఇవ్వడం కానీ గ్రామసభ నిర్వహించడం కానీ వారి సమక్షంలో ధర నిర్ణయించడం కానీ జరగలేదన్నారు. రైతుల సమక్షంలో ధర నిర్ణయించకుండా బలవంతంగా భూములు సేకరించడం అత్యంత తక్కువ నష్టపరిహారం కేవలం ఎకరాకు రూ.ఏడు లక్షలు మాత్రమే ఇవ్వడం అంటే రైతుల గొంతు కోయడం తప్ప మరొకటి కాదని విమర్శించారు. కలెక్టర్ ముందు హాజరైన రైతులు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేసినట్లు తెలిపారు. రిజిస్టర్ వాల్యుయేషన్ ప్రకారం ధర కట్టామని చెప్పి అత్యంత తక్కువ ధర ఉన్నది తీసుకొని నష్టపరిహారం ఇవ్వడం రైతులకు అన్యాయం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే ఈ ప్రాంతంలో మూడు కార్ల పంటలు పండే భూములు ఉన్నాయని, ఈ భూములను సాగు చేసేవారు దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని రెండెకరాలు మూడు ఎకరాలు భూమి మాత్రమే ఉన్న వారు అత్యంత ఎక్కువ మంది ఉన్నారన్నారు. ఉన్న భూములు పోతే వారు ఊరు వదలడం తప్ప ఊరిలో నివసించి జీవనం సాగించడం అత్యంత కష్టతరమైన పరిస్థితిని అని అన్నారు. ఒక ఎకరా రూ.కోటిన్నర విలువ చేస్తుందని, అటువంటి భూమిని కేవలం రూ.7 లక్షల నష్టపరిహారం ఇవ్వడం తగునా ఇదేనా రైతు ప్రభుత్వం అని నిలదీశారు. ఇప్పటికైనా రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



రైతులతో మాట్లాడుతున్న రామకృష్ణ



సబ్సిడీ డయాబెటిస్ చెకప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు

జెమ్‌కేర్ కామినేనిలో మధుమేహంపై అవగాహన

వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఉచిత షుగర్ పరీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కర్నూలు నగరం కొత్త బస్టాండ్ సమీపంలోని జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా షుగర్ వ్యాధిపట్ల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ, జనరల్‌పిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎసివి.చంద్రశేఖర్ మాట్లాడుతూ షుగర్ బారినపడినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి వివరించారు. షుగర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆహారపు అలవాట్ల, వ్యాయామం గురించి తెలిపారు. ఈ సందర్భంగా జెమ్ కేర్ కామినేని హాస్పిటల్స్ వారు నిర్వహిస్తున్న ఉచిత షుగర్ పరీక్ష క్యాంపును గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి రాఘవేంద్ర (కార్డియాలజిస్ట్), డాక్టర్ జివిఎస్ రవిబాబు (ఆర్థోపెడిషియన్), డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ (జనరల్ సర్జన్), డాక్టర్ రామ్మోహన్ రెడ్డి (ఎమర్జెన్సీ హెచ్‌ఒడి)లు మాట్లాడుతూ డయాబెటిస్ నివారణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ప్రజలు ఉచిత వైద్య సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూ.2500 గల డయాబెటిక్ చెకప్ ను రూ.899 లకే చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజలు ఈ ప్యాకేజిని వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్(సిఒ ఒ), రమణ బాబు (మార్కెటింగ్ హెచ్ ఒడి), హెచ్‌ఒడి లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలి

డిసిసి అధ్యక్షుడు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరంలో నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలని డిసిసి అధ్యక్షుడు బాబురావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డిసిసి కార్యాలయంలో నెహ్రూ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు బాబురావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నెహ్రూ గొప్ప దార్శినికుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప, నగర అధ్యక్షులు జాన్ విల్సన్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్‌సిహెచ్ బజారన్న, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఎ.వెంకట సుజాత, సేవాదళ్ సిటీ అధ్యక్షురాలు పి.రాధిక, ఎస్‌సిసెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ.సత్యరాజు, బిసి సెల్ అధ్యక్షులు బి.మద్దిలేటి, డిసిసి కార్యదర్శులు రియాజ్ అహ్మద్ ఈ లాజరస్ , ఎజాస్ అహ్మద్ లు పాల్గొన్నారు.

పిల్లలలో పఠనాశక్తి పెంపొందించాలి : గ్రంథాలయాధికారి శ్రీనివాస్‌రెడ్డి




మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యార్థులను గ్రంథాలయ పరిచయం చేసి వారిలో పఠనాశక్తిని పెంపొందించాలని, గ్రంథాలయ ఆద్యుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రంథాలయాల అసిస్టెంట్ డైరెక్టర్ , అబ్జర్వర్ సి.శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీని గ్రంథాలయ చైర్మన్ గ్రంథాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం మీదుగా కొండారెడ్డి బురుజు వద్ద గల తెలుగు తల్లి విగ్రహం వరకు వెళ్లి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి మళ్లీ గ్రంథాలయం చేరుకున్నది. అనంతరం గ్రంథాలయ పితామహులు గాడిచర్ల హరిసర్వోత్తమరావువిగ్రహానికి పూలమాల వేశారు. గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడిన వారి చిత్రపటాలకు, జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. గ్రంథాలయ చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్, ఇన్‌ఛార్జి గ్రంథాలయ సెక్రెటరీ వి.పెద్దక్క, డయాబెటిస్ గోపినాథ్‌రెడ్డి మాట్లాడారు. మాజీ గ్రంథాలయ చైర్మన్ కెజి.గంగాధర్ రెడ్డి, సహాయ గ్రంథాలయ అధికారి వజ్రాల గోవిందరెడ్డి, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చేయు కార్యక్రమాలను గురించి వివరించారు. కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డయాబెటిస్‌పై అవగాహన కలిగించారు.

రవీంద్రలో ఘనంగా బాలల దినోత్సవం

కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర పాఠశాలల్లో మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలో రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, రవీంద్రబాలికల పాఠశాల విభాగంలో విద్యాసంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్, రవీంద్ర ఐసి పాఠశాల విభాగంలో రవీంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాదరెడ్డి, రవీంద్ర గ్లోబల్ స్కూలులో వైస్ చైర్మన్ జి.వంశీధర్ హాజరయ్యారు. జి.పుల్లయ్య మాట్లాడుతూ భవిష్యత్తు పైన అంచనాలతో ఆనాడు నెహ్రూ దూరదృష్టి వల్లనే నేడు దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు ఏర్పడ్డాయన్నారు. అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ మాట్లాడుతూ పండిట్ నెహ్రూ చక్కని ప్రణాళికలతో ఉజ్వల భవిష్యత్తుకు



బాలలదినోత్సవంలో మాట్లాడుతున్న జి.పుల్లయ్య



ఆదిత్య స్కూలులో ప్రజాశక్తి ప్రత్యేక అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న కరస్పాండెంట్ వాసుదేవయ్య

కంకణబద్ధులై చదవాలన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

లైబ్రరీ, కెజిబివిలో ఘనంగా బాలల దినోత్సవం

సి బెళగల్ : సి.బెళగల్ లోని లైబ్రరీ, కెజిబివిలో లైబ్రేరియన్ వెంకటరమణ, ఎస్ఒ జ్యోతి మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. నృత్య, క్విజ్ వంటి కార్యక్రమాలు అలరించగా ప్రతిభావంతులకు బహుమతులిచ్చారు. పశువైద్యులు ప్రవీణ్, వైసిపి నాయకులు రత్నం, తదితరులు పాల్గొన్నారు. తుగ్గలి, వెల్దుర్తిలో బాలలదినోత్సవం, గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక అనుబంధాన్ని ఆదిత్యస్కూల్ కరస్పాండెంట్ వాసుదేవయ్య, ప్రజాశక్తి ఎడిషన్ ఇన్‌ఛార్జి పి.చంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ బి.హరికృష్ణ, ఆవిష్కరించారు. అంతకు ముందు మణిదీప్, యునీక్ డిజిట్ హైస్కూల్, మథర్ థెరిసా. తుగ్గలి పాఠశాలలలో ప్రత్యేక అనుబంధాన్ని ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ ఆవిష్కరించారు.

రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన సిఎం జగన్ : హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



వద్దిరేటిలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలోని నిలిపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్ అన్నారు. కర్నూలు నగరం లోని 2వ వార్డ్ 5వ సచివాలయం ఎర్రబురుజ్, అర్బన్ బ్యాంకు, పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ నియోజకవర్గ అబ్జర్వర్ కర్ర హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక వార్డ్ ఇంచార్జి , జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫైరోజ్ , వైసిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. వార్డులో వైసిపి జెండాను ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటి), పరోక్ష ప్రయోజనాలు (నాన్ డిబిటి) బోర్డు వైసిపి జెండా ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటికి కర్నూలు నగరంలోని 2వ వార్డు 5వ సచివాలయం పరిధిలో ఉన్న లబ్ధిదారులకు డిబిటి, నాన్ డిబిటి ద్వారా జగనన్న ప్రభుత్వం లో సుమారుగా రూ.8 కోట్ల 55 లక్షల 93వేల 123 నేరుగా తమ ఖాతాల్లో జమ అయ్యాయని అన్నారు. ప్రతి గడపకు వెళ్ళి వైసిపి ప్రభుత్వం చేసిన మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వార్డ్ ఇంచార్జ్, జిల్లా వాక్ఫ్ బోర్డు మెంబర్ ఫైరోజ్ ,క్లస్టర్ ఇంచార్జి మాబుస భాయ్, రాక 4వ వార్డ్ కార్పొరేటర్ అర్షియా పర్వీన్, రైల్వే ప్రసాద్, హకీమ్, జెసిఎస్ మండల్ ఇన్చార్జ్ ఎజాస్ అలీ ఖాన్,సురేష, జుబైర్ ,కృష్ణకాంత్ శర్మ, రవిప్రకాష్, హుస్సేన్,ఖాజా ఖాన్ ,వైసిపి నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్ శంకర శర్మను సన్మానిస్తున్న యూనిమనీ నిర్వహకులు

బిపి, షుగర్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

యూనిమనీ 19వ వార్షికోత్సవంలో సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : కార్పొరేట్ వ్యాపార సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు నగరంలోని యూనిమనీ ఫారిన్ ఎక్స్చేంజి సంస్థ 19వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేశారు. యూనిమనీ సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఉచిత షుగర్, బిపి ,ఇసిజి పరీక్షల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. యూనిమనీ సంస్థ బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ప్రవీణ్ పాల్గొన్నారు. డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించు కోవాలని, వాటిని నిర్లక్ష్యం చేస్తే సైలెంట్ కిల్లర్లుగా మనిషి ప్రాణాలకే ప్రమాదం తీసుకువస్తాయన్నారు. యూనీ మనీ సంస్థ విదేశాలకు వెళ్లే వారికి చేస్తున్న సహకారం మరువలేనిదని, 19 సంవత్సరాలుగా ప్రజలకు వారు నమ్మ కమైన సేవలు అందిస్తున్నారని వివరించారు. విదేశాలకు వెళ్లేవారు ఇలాంటి సంస్థల ద్వారా వెళ్తే ఎలాంటి సమస్యలు లేకుండా తమ టూర్లను విజయ వంతంగా కొనసాగించవచ్చని చెప్పారు. డాక్టర్ శంకర శర్మను సంస్థ ప్రతి నిధులు శాలువా కప్పి సన్మానించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024లో భాగంగా ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగర పాలక కమిషనర్ ఏ. భార్గవ్ తేజ, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సవరణ ప్రక్రియలో పారదర్శకత పెంపొందించే విధంగా గత వారం రోజులుగా అందిన అభ్యంతరాలు, ఓటర్ల జాబితాలో మార్పుల, చేర్పులు, తొలగింపుల జాబితా వారికి అందచేశారు. డ్రాఫ్ట్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలను త్వరగతిన పరిష్కరించాలని ప్రతినిధులు కోరగా, గడువులోగా వంద శాతం అభ్యంతరాలను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. కర్నూలు అర్బన్ తహసీల్దార్ విజయశ్రీ , మునిసిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపితోనే పేదలకు లబ్ధి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు


హాలహర్విలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు


మంత్రాలయంలో కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

ప్రజాశక్తి - హాలహర్వి

వైసిపి పాలనలో పేదలకు లబ్ధి చేకూరిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. మంగళవారం హాలహర్వి గ్రామ సచివాలయంలో మంత్రి గుమ్మనూరు జయరామ్ ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులతో కలిసి మండలంలోని గూళ్యం గ్రామ సచివాలయం పరిధిలో 'సంక్షేమ పథకం బోర్డు'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జయరామ్ మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా, కుల, మత, ప్రాంత, వర్గ తేడా లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. వైసిపి ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి, మండల కన్వీనర్ భీమప్ప చౌదరి, జడ్‌పిటిసి లింగప్ప, ఎంపిపి నెట్టికంటమ్మ, వైస్ ఎంపిపి నాగేష్, మండల జెసిఎస్ కన్వీనర్ రంజిత్ కుమార్ పాల్గొన్నారు. **మంత్రాలయం** సచివాలయం-3లో 'ఏపికి జగనే ఎందుకు రావాలి' నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి హాజరయ్యారు. రాఘవేంద్ర సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా రాఘవేంద్రపురం చేరుకున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును సచివాలయంలో ఆవిష్కరించారు. రాఘవేంద్రపురం ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట్లాడుతూ.. రూ.50 లక్షలతో రాఘవేంద్రపురం ప్రధాన రహదారి, రూ.1.50 కోట్లతో కాలనీల్లో రోడ్లను సిసి రోడ్లుగా వేయించామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా బొంబాయి శివ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. జెండావిష్కరణ వద్ద శివరామ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో రెడ్డి సోదరులకు గజమాలతో సన్మానం చేసి స్వాగతం పలికారు. సిఐ శ్రీనివాసులు, ఎస్ఐలు వేణు గోపాల్ రాజ్, కిరణ్, మండల నాయకులు పెట్రోలు బంక్ శీను, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని దేగులపాడు గ్రామంలో సర్పంచి నీలకంఠ అధ్యక్షతన 'సంక్షేమ పథకాల బోర్డు'ను ఎంపిపి జూటూరు హేమలత, సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, వైసిపి మండల కన్వీనర్ మారయ్య, సర్పంచి నీలకంఠ ఆవిష్కరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. దేగులపాడు గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల కింద రూ.9.28 కోట్లు మంజూరయిందని తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలతో సమావేశమై సమస్యలు తెలుసుకుని అక్కడే పల్లెనిద్ర నిర్వహించారు. ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి టి.బాలన్న, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, మాజీ సర్పంచి చిన్న పోతన్న, నీటి సంఘం మాజీ ప్రెసిడెంట్ లింగన్న, వైసిపి నాయకులు జూటూరు ధనుంజయ, జూటూరు లాల్ స్వామి, వన్నూరు స్వామి పాల్గొన్నారు. **నందవరం** సచివాలయం-3లో వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ కాలనీలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి, చాంద్ బాష ఆవిష్కరించారు.


చిప్పగిరిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు


నందవరంలో మాట్లాడుతున్న శివారెడ్డి గౌడ్


మాట్లాడుతున్న తిక్కారెడ్డి

జగన్మోహన్ రెడ్డిపై కేసులు పెట్టవచ్చు

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లుల విషయంలో కేసులు పెట్టవచ్చని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. మంగళవారం టిడిపి మండల అధ్యక్షులు వస్సగ వెంకటేష్ స్వామి స్వగృహంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్నతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే విద్యుత్ బిల్లులు పెంచబోమని మాట ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని, యూనిట్ ధర రూ.1.50 ఉండగా ప్రస్తుతం రూ.3 పైగానే ఉందని తెలిపారు. అది కూడా 50 యూనిట్లు దాటితే స్లాబు రేటు మారుతున్నాయని చెప్పారు. 2014-19 మధ్య వచ్చిన బిల్లులపై ప్రస్తుతం అదనంగా భారం వేసి వసూలు చేస్తుండడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై ప్రజలు జగన్మోహన్ రెడ్డిపై కేసులు కూడా వేయవచ్చని సూచించారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తెలిపారు. జగన్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, టిడిపి, జనసేన పార్టీ కలిసి వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామని పేర్కొన్నారు. టిడిపి, జనసేన సంయుక్తంగా విడుదల చేసిన మేనిఫెస్టోను 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' ద్వారా ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో టిడిపి అధికారం కోసం కలిసి పని చేయాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. తెలుగు రైతు జిల్లా కార్యదర్శులు బూదూరు మల్లికార్జున రెడ్డి, ఎల్లారెడ్డి, అశోక్ రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, విజయరామిరెడ్డి, వట్టెప్ప గారి నరసింహులు, వనికె నాగరాజు, మేకల నరసింహ, యోబు, జనసేన కార్యకర్తలు రామాంజనేయులు పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


పుస్తకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

పట్టణంలో శాఖ గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలించారు. స్థానిక గ్రంథాలయ అధికారికి రోజువారీ విజిటర్స్ ఎంతమంది వస్తారని, పుస్తకాల రీడర్స్ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసమే 'బాబు ష్యూరిటీ'

- మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి-ఆదోని


మినీ మేనిఫెస్టోను వివరిస్తున్న మీనాక్షి నాయుడు

రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' దోహదం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని నాగలాపురం గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలకు టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామస్తులకు ష్యూరిటీ బాండ్లను అందజేశారు. గ్రామాల్లోని బూత్ ఇన్‌ఛార్జీల ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి, ప్రతి కుటుంబం సమాచారాన్ని టెలిగ్రామ్ బాట్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. టిడిపి మండల నాయకులు రామస్వామి, ఆరేకల్ రామకృష్ణ, రంగన్న, లింగన్న, వెంకటేష్, నరసప్ప, ఉరుకుందు, రామలింగ, మల్లేష్ పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకులో సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


వారోత్సవాల్లో పాల్గొన్న పాలకమండలి, బ్యాంక్ సిబ్బంది

పట్టణంలో 70వ సహకార వారోత్సవాల సందర్భంగా కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు కార్యాలయంలో ఛైర్మన్ యుకె.రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. డైరెక్టర్ గంగుండి శ్రీరామ్ సహకార సంఘ జెండాను ఆవిష్కరించారు. బ్యాంకు సిఇఒ గంగాధర్, డైరెక్టర్లు చాంద్ షేక్, వడ్డె రంగన్న, మహానందయ్య శెట్టి, బుడ్డప్ప, శ్రీరామ్, రజాక్, పల్లవి, రాజశేఖర్ పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

వినాయక చవితి పండగ సందర్భంగా విద్యుదాఘాతంతో మృతి చెందిన పవన్ కల్యాణ్ కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు రూ.40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం 'ఏపికి జగనే ఎందుకు కావాలి'లో భాగంగా సచివాలయం-3లో ప్రభుత్వం నుంచి మంజూరైన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, అనంతరం పవన్ తండ్రికి నగదు అందించారు. గతంలో మృతుని కుటుంబానికి భీమా ఆటో యూనియన్ తరపున రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన విషయం తెలిసిందే. అండగా ఉంటామని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి హామీ ఇచ్చారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, నాయకులు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

పండ్ల తోటలతో అధిక లాభాలు

- పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్

ప్రజాశక్తి - కోసిగి

మండలంలో ఉన్న రైతులు పండ్ల తోటలు పెంచుకుంటే అధిక లాభాలు వస్తాయని, వలసలను నివారించవచ్చని పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ముసలి మారెమ్మ దేవాలయం, బెళగల్ గ్రామస్తులతో, ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానికంగా ఉపాధి పనులు చేసి వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉంటూ పండ్లతోటల పెంపకంతో వ్యవసాయం చేసుకోవాలన్నారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తయిన వారికి మరో 50 రోజులు అదనంగా పనులు కల్పిస్తామన్నారు. నీళ్లు లేని భూముల్లో సీతాఫలం, నల్లరేగు, టేకు వంటి చెట్లు ఉపాధి హామీ చట్టం కింద ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో 16 రకాల పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించి అవసరమైన రైతులకు చెట్లు అందజేస్తామన్నారు. కరువు మండలం కావడంతో జూన్ వరకు 150 రోజులు పనులు కల్పిస్తామన్నారు. వలస వెళ్లకుండా గ్రామస్తులు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పులికనుమ ప్రాజెక్టు నుంచి తూము ఏర్పాటు చేయాలని, చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కొంతవరకు వలసలు నివారించవచ్చని గ్రామస్తులు తెలిపారు. ఉపాధి కూలిల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని ఉపాధి కూలీలు అధికారులకు విన్నవించారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీడీ లోకేశ్వరరావు, ఎంపిడిఒ రాజేంద్రప్రసాద్, ఏపీవో జయరాముడు, క్లస్టర్ టిఎ గిడ్డయ్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్

ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాత ఊరులోని శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. ధార్మిక ప్రవచకులు బ్రహ్మాచారి జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణంపై సుదీర్ఘమైన ప్రవచనం చేశారు. టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు పి.సూర్యనారాయణ చార్యులు, విశ్రాంత ఉపాధ్యాయులు, అర్చకులు పి.భీమాచార్యులు, భాస్కరాచార్యులు, మధుసూదనాచార్యులు, రమణయ్య, పోస్టు రాఘవులు, విజయమోహనా చార్యులు, విశ్వనాథాచారి, తిమ్మయ్య, వెంకోబరావు పాల్గొన్నారు.

'నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు'

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి గ్రంథాలయ కార్యాలయంలో ఈనెల 15 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు, పిల్లలకు ఉపయోగపడే ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 20న వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి 'గడపగడపకు'

- ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించి ప్రతి ఒక్కరినీ కలిసేందుకు 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మండిగిరి పంచాయతీలో భరత్ నగర్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పథకాల కింద అందుతున్న లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. ఇక్కడ నెలకొన్న ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఎఇ నాగభూషణ్ ఆదేశించారు. అధికారులు, వాలంటీర్లు ప్రజలను కలిసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామంలో మురుగు సమస్య నేటికీ ఉందని, వీలైనంత వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఎంపిడిఒ గీతావాణి, ఐకెపి ఎపిఎం జనార్ధన, మండిగిరి మాజీ సర్పంచి శేషిరెడ్డి, శ్రీవిద్యా స్కూల్ వినోద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వైసిపి నాయకులు సాదాపురం మురళీ, కళ్లపోతుల సురేష్, శ్రీకృష్ణదేవరాయలు, హుస్సేనప్ప పాల్గొన్నారు. **కోసిగి**లోని 5వ సచివాలయంలో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచి అయ్యమ్మ అధ్యక్షతన 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. మండల జెసిఎస్ ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం 3వ సచివాలయంలో 'ఏపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఎంపిపి ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు, మండల అధ్యక్షులు బెట్టన్న గౌడ్, వైసిపి సీనియర్ నాయకులు మాణిక్యరాజు, మహేంతేష్ స్వామి, జగదీష్ స్వామి పాల్గొన్నారు.


ఆదోనిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి


కోసిగిలో పాల్గొన్న నాయకులు

వైఎస్ఆర్ బీమా పేదలకు వరం

- సర్పంచి పుష్పలత

ప్రజాశక్తి - కౌతాళం

వైఎస్ఆర్ బీమా పేదలకు వరమని కరణి సర్పంచి పుష్పలత, వైసిపి నాయకులు గోవిందు పేర్కొన్నారు. మంగళవారం వీరేష్ కుటుంబానికి బీమా కింద రూ.10 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. కుటుంబంలో యజమాని కోల్పోవడంతో వైఎస్ఆర్ బీమా పథకం ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించడానికి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్ రెడ్డి సహకారంతో ముందుకు పోతున్నామన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం : ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



ఆదోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ గీతావాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడారు. ఎంపిపి దానమ్మ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలతో రావాలని చెప్పారు. ముందస్తు సమాచారం లేకుండా సమావేశానికి గైర్హాజరైతే సంబంధిత అధికారులపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిస్తామని హెచ్చరించారు.

పేదలకు వరం 'సురక్ష'

- 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో వైద్యులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదల పాలిట వరమని డాక్టర్ జి.మధులిక, డాక్టర్ జి.రవిచంద్ర, డాక్టర్ జె.మయూర్ కుమార్, డాక్టర్ శాంతి జ్యోతి తెలిపారు. మంగళవారం మండలంలోని మండిగిరి సచివాలయం-1 పరిధిలో ఆర్‌జి నగర్ ప్రభుత్వ పాఠశాలలో 'జగనన్న అరోగ్య సురక్ష'ను ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజు ప్రారంభించారు. 515 మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు. సుమారు 60 మంది వృద్ధులకు కంటి పరీక్ష నిర్వహించి, అద్దాలు పంపిణీ చేశారు. బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కంటి పరీక్షలు కూడా చేపట్టారు. అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఎంపిహెచ్ఒ లక్ష్మీనారాయణ, ఫార్మాసిస్ట్ వాసుదేవరెడ్డి, సూపర్‌వైజర్ సరోజమ్మ, ఎఎన్‌ఎంలు ఝాన్సీ, జయమ్మ, విజయలక్ష్మి, సురేఖ, సిహెచ్ఒ సరిత పాల్గొన్నారు.

ఉరుకుందలో అవినీతి, నిలువు దోపిడీని అరికట్టండి

- జనసేన మండల అధ్యక్షుడు రామాంజనేయులు

ప్రజాశక్తి - కౌతాళం



జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో అవినీతిని, భక్తుల నిలువు దోపిడీని అరికట్టాలని జనసేన మండల అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈరన్న స్వామిపై ఎంతో భక్తితో వచ్చే భక్తులు అడుగడుగునా నిలువు దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ధరలతో భక్తుల జేబులకు చిల్లులు పడుతున్నాయన్నారు. టెండర్ల విషయంలో కూడా దేవాలయానికి ఆదాయం గండి పడేలా ఉందన్నారు. భక్తులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని తెలిపారు. రూ.కోట్లలో ఆదాయం ఉన్నా శాశ్వత నీటి పరిష్కారం చూపడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. భక్తులకు మంచి సౌకర్యాలు కల్పించి, నిలువు దోపిడీని అరికట్టకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

దాడులు అరికట్టడంలో విఫలం

- టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర సభ్యులు మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వైఆర్.మల్లికార్జున తెలిపారు. మంగళవారం టిడిపి లీగల్ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో న్యాయవాది మంద విజయకుమార్‌పై దాడి చేయడం దారుణమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు ఈ దాడిని ఖండించాలని కోరారు. వైసిపికి చెందిన కొందరి నిరంకుశ విధానాలను నిలదీసిన వారిపై, అడ్డుకున్న వారిపై దాడులకు తెగబడటం అమానుషమన్నారు. పేదల భూములను కాపాడేందుకు పోరాటం చేస్తున్న న్యాయవాది విజయ్ కుమార్‌పై దాడి చేసిన నిందితులకు శిక్ష పడే వరకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే న్యాయవాదిపై దాడి చేసిన, బెదిరించిన నిందితులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిడిపి లీగల్ సెల్ నాయకులు సుందర్ సింగ్, జనార్ధన్, దేవరాజు, మల్లికార్జున, తాయన్న, వీరన్న నాయుడు, గిరిధర్, రాజేంద్రప్రసాద్, పద్మదేశాయి, లావణ్య, నాగేంద్రయ్య, మస్తాన్‌వలీ, అబ్దుల్ అన్సారి, వెంకటేష్, హనుమేష్, నాగరాజు, రామకృష్ణ, దావూద్, ఉమాకుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మల్లికార్జున

సోమన్నకు 'బాలసాహిత్య రత్న' బిరుదు ప్రదానం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

పెద్దకడబూరు మండలం కంబదహాళ్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయులుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్నను 'బాలసాహిత్య రత్న' బిరుదు వరించింది. మహర్షి వాల్మీకి సాంస్కృతిక సాహితీ సంస్థ అధ్యక్షులు, భూగర్భ గనుల శాఖ విశ్రాంత అధికారి డాక్టర్ విడి.రాజగోపాల్ ఈ బిరుదు ప్రదానం చేశారు. సోమన్న రచించిన కొత్త పుస్తకం 'ప్రతిబింబాలు' బాలగేయాల సంపుటిని పద్మశ్రీ డాక్టర్ కొలకలూరి ఇనాక్, విశ్రాంత ఫారెస్ట్ ఆఫీసర్ ఎఎల్.కృష్ణారెడ్డి, డాక్టర్ విడి.రాజగోపాల్, బిక్కి కృష్ణ, నాళేశ్వరం శంకరం, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ఆవిష్కరించారు. సోమన్నను సన్మానించారు. సోమన్నను ఉపాధ్యాయులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు మంగళవారం అభినందించారు.

నెరవేరనున్న తాగునీటి కల

ప్రజాశక్తి - కోసిగి

మండల ప్రజల తాగునీటి నెరవేరనుంది. 2019 సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వై.ధరణీరెడ్డి నీటి సమస్య పరిష్కారంపై కోసిగి వాసులకు హామీఇచ్చారు. గెలిచాక ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చర్చించి దాదాపు రూ.6 కోట్ల నిధులు రాబట్టారు. మొదటి ప్రయత్నంలోనే దాదాపు 6 కిలోమీటర్ల మేర పైపులైన్ పనులను చేపట్టారు. అటు నాకన్న చెరువు నుంచి సాగునీరు, ఇటు బుగేని చెరువుకు తాగునీరందించే ట్రయల్ రన్‌ను మండల నాయకులతో కలిసి వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో కోసిగి ప్రాంత వాసుల కల నెరవేరనుందని నాయకులు పేర్కొన్నారు.



ట్రయల్ రన్‌ను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

నేటి బాలలే రేపటి పౌరులు

- ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


ప్రజాశక్తి - ఆదోని

నేటి బాలలే రేపటి పౌరులని వక్తలు పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆదోనిలోని మాతా శిశు చిన్న పిల్లల ఆస్పత్రిలో 125 మంది బాలింతలకు, గర్భిణులకు పోషకాహార కిట్లు పంపిణీ చేసినట్లు ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాళ్ నగేష్ తెలిపారు. అవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, కార్యదర్శి మిర్యాల శ్రీధర్, ఉపాధ్యక్షులు ప్రతాప్, ఈరన్న శెట్టి, రాంప్రసాద్, రంగా, బుశెట్టి సురేష్, అవోపా మహిళా విభాగం కార్యదర్శి వంకదారు మమతాశ్రీ, నారాయణ, నరసయ్య, ప్రవీణ్, రాముడు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని తిరుమల్ నగర్‌లో ఉన్న అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ రాజేశ్వరి ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు చిన్నారులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామని కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ తెలిపారు. అలాగే పట్టణంలోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ఉన్న నేషనల్ స్కూల్‌లో నేషనల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **కౌతాళం** పట్టణంలోని ప్రతిభ హైస్కూల్‌లో నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ సుబ్బరాజు హాజరయి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, పర్యవేక్షకులు జయలక్ష్మి, భీమేష్, రాజు, ఉపాధ్యాయులు రామలక్ష్మి, శిరీష, ముంతాజ్, పరమేష్, సునీల్, శ్రీను, లలిత, పుష్ప, కళావతి, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు. **ఆస్పరి**లో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజేత స్కూల్ కరస్పాండెట్ మల్లేష్, ధనలక్ష్మి, నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెట్ నరేష్ ఆచారి, రెక్టర్ దీప్తి, నోబుల్ స్కూల్ కరస్పాండెట్ చంద్ర శేఖర్ మాట్లాడారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని తెలిపారు. పిల్లలు వివిధ వేషధారణలతో ప్రత్యేక ప్రదర్శనలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు జమ్సర్ వలీ, ఖలీల్, బాలరాజు, మహేష్, సతీష్, ఈశ్వర్, నీలకంఠ, అంజి, రేష్మ, పద్మావతి, శ్రీదేవి, గంగమ్మ పాల్గొన్నారు. **కోసిగి** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఈనెల 9న జెవివి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య పాల్గొన్నారు. **ఆలూరు** మండలంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ ఆశ్రమ బాలుర, గిరిజన గురుకుల బాలికల, 4వ వార్డు ఎంపిపి పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జంబులింగయ్య, జమ్మన్న, షాహినూర్ బాలల దినోత్సవ సందర్భంగా ప్రజాశక్తి ప్రచురించిన పిల్లల ప్రత్యేక సంచిక స్నేహ చిరుమువ్వలు పుస్తకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులకు అందజేశారు. బాలల కోసం ప్రజాశక్తి ప్రత్యేక సంచికను అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాశక్తి విలేకరి కృష్ణ పాల్గొన్నారు. **దేవనకొండ** : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎఫ్ఆర్, రెయిన్‌లో హైస్కూల్, జ్ఞాన సుధా, సరస్వతి, భారతి, విబిఆర్ పాఠశాలల్లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు రఘునాథ్, అల్లిపీర, ముజ్బుర్ రహ్మాన్, కృష్ణమూర్తి, జగదీష్, నజీర్, సుభాన్, జ్ఞానేశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.


ఆదోని అమరావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో వేడుకలు నిర్వహిస్తున్న సిబ్బంది


కౌతాళం ప్రతిభ హైస్కూల్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సిబ్బంది


ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు


ఆదోని నేషనల్ స్కూల్‌లో వేడుకలు నిర్వహిస్తున్న సిబ్బంది


వర్షాభావంతో ఎదగని కంది పంట

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

- ఘనంగా బాలల దినోత్సవం, గ్రంధాలయ వారోత్సవాల వేడుకలు

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు మంగళవారం ఆయా గ్రంధాలయాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. అలాగే దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించుకున్నారు.

నంద్యాల : నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని నంద్యాల ఎంఇఒ పి.శివరాం ప్రసాద్ తెలిపారు. 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాలల దినోత్సవం, దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జయంతి కార్యక్రమాలను మంగళవారం నంద్యాల పట్టణంలోని పింగళి సూరన స్మారక శాఖా గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ పి.శివరాం ప్రసాద్, 13వ వార్డు కౌన్సిలర్ సరస్వతి, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కాల్వ నాగరాజు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ఎల్.ఎన్. నీలకంఠమాచారిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఇఒ తలపై తెల్లటి టోపీ, చాతిపై ఎర్రటి గులాబీ, పెదవులపై చిరునవ్వు గల నెహ్రూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ గ్రంథాలయాధికారి అర్ఇ.శ్రీధర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **అలాగే** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి, పురపాలక పాఠశాల స్థల దాత కాదర్ బాద్ నరసింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ యువ సభ్యుల సౌజన్యంతో రూ. 10 వేలు విలువ చేసే క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం అసదుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** నేటి బాలలే రేపటి భారత భావి పౌరులని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ సబేరా పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను కరస్పాండెంట్ ప్రారంభించారు. ఎపి పబ్లిక్ లైబ్రరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాన్ని మిగతా 6వ పేజీలో...


నంద్యాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిస్తున్న ఎంఇఒ, కౌన్సిలర్ తదితరులు

పంటలన్నీ ఎండిపోయే...

- పెట్టుబడి మట్టిపాలు
- 90 శాతం దెబ్బతిన్న పంటలు
- అప్పల ఊబిలో అన్నదాత
- గ్రామాలను వెంటాడుతున్న కరువు

ఆరుగాలం కష్టపడే రైతు అతివృష్టి, అనావృష్టితో ప్రతి సంవత్సరం నష్టపోతూనే ఉన్నాడు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండిపోయి పెట్టుబడులు మట్టిపాలై అన్నదాతలు అప్పులపాలయ్యారు. గ్రామాల్లో పనులు లేక ఇతర ప్రాంతాలకు వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు వలసలు వెళుతున్నారు. కరువుతో పశువులకు మేత లేక పాడిపోషకులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు మేత లేక అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బనగానపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు వేసిన పంటలు వర్షాలు లేక 90 శాతం ఎండిపోయాయి.


వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మండలంలో 45 వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఖరీఫ్‌లో 24,250 ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉంది. అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలో ఇప్పటివరకు 10,250 ఎకరాల్లో మాత్రమే పంటలను సాగు చేశారు. మండలంలోని కటికవానికుంట, ఫతేనగరం పసుపుల, పెద్దరాజు పాలెం, చిన్నరాజుపాలెం, క్రిష్ణగిరి, చెర్లో కొత్తూరు, జోలాపురం, పాతపాడు, మీరాపురం, యాగంటి పల్లె, యనకండ్ల ఎర్రగుడి, హుస్సేనా పురం, రామ కృష్ణాపురం, రాళ్లకొత్తూరు తదితర గ్రామాలలో ఖరీఫ్‌లో కంది 3769 ఎకరాలు, కొర్ర 375, పత్తి 603, మినుము 104, మొక్కజొన్న 5101, వరి 379, మిరప 2336, ఇతర పంటలు 300 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. రబీలో మొక్కజొన్న 1800 ఎకరాలు, జొన్న 7035, మినుము 1000, శనగ 3000, పొగాకు 200, ఇతర పంటలు 100 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 65.3 మి.మీకు గాను 42.8 మి.మీ, జూలైలో 106.3 మి.మీకు గాను 99.4 మి.మీ, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా లోటు వర్షపాతమే నమోదయింది. తీవ్ర వర్షాభావంతో పంటలన్నీ ఎండి పోయాయి. అధిక వడ్డీలకు లక్షల రూపాయలు అప్పులు చేసి పంటలను సాగు చేస్తే ఎండిపోయి పెట్టుబడి మట్టి పాలు కావడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. బోర్లు, బావుల కింద రైతులు మొక్కజొన్న, పత్తి , మిరప, వరి పంటలను సాగు చేస్తే భూగర్భ జలాలు ఇంకిపోయి రైతులు వేసిన పంటలు కొన్ని గ్రామాలలో ఎండిపోయాయి. ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షం కురవడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోవడం, బోర్లలో భూగర్భ జలాలు ఇంకిపోయి బోర్లు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మరోపక్క ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో పంటలు చేతికందకుండా పోయాయి. ప్రభుత్వం బనగానపల్లె మండలాన్ని కరువుగా ప్రకటించినా ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోవడంతో కూలీలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎకరానికి 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉన్న ఊళ్లో పనులు కరువై వలసలు..

మండలంలో రైతులు వేసిన పంటలు ఎండిపోవడంతో వ్యవసాయ కూలీలకు పనులు కరువయ్యాయి. ఉన్న ఊళ్లో పనులు లేకపోవడంతో వ్యవసాయ కూలీలు నంద్యాల, గోస్పాడు, దొర్నిపాడు ప్రాంతాలకు ఆటోలలో ప్రతిరోజూ వందలాదిమంది పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వం పనికి ఆహార పథకం పనులను ప్రారంభించి ఆదుకోవాలని రైతులు, రైతు కూలీలు కోరుతున్నారు.

పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయాం



వర్షాలు సక్రమంగా పడక వేసిన పంటలన్నీ ఎండిపోయి తీవ్రంగా నష్టపోయాం. లక్షల రూపాయలు అప్పులు చేసి ఐదు ఎకరాలలో కంది, నాలుగు ఎకరాలలో మొక్కజొన్న పంటను సాగు చేయగా ఎండిపోయాయి. అప్పుల పాలయ్యాం. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- యామా చిన్న పుల్లారెడ్డి రైతు యాగంటి పల్లె.

పంట నష్టపరిహారం చెల్లించాలి 180



తీవ్ర వర్షాభావం వల్ల పంటలు ఎండిపోయాయి. ఎకరానికి రూ.50,000 పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి. తీవ్ర కష్టాల్లో ఉన్న రైతులకు ప్రభుత్వం ఇన్ పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.

- ఈశ్వర్ నాయక్, రైతు, చిన్న రాజుపాలెం తండా.

రైతు రాజ్యం అంటే ఇదేనా..?

- చివరి ఆయకట్టు వరకూ సాగునీరివ్వాలి
- కలెక్టరేట్ ఎదుట మాజీ మంత్రి అఖిలప్రియ ఆధ్వర్యంలో రైతులు నిరసన - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రైతన్న రాజ్యం అంటే ఇదేనా..? రైతును రాజు చేస్తామని చెప్పడమంటే ఇదేనా..? జిల్లా వ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, వైసిపి నాయకులు వున్నా సాగు నీటిపై ఎందుకు మాట్లాడలేక పోతున్నారు..?' అని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు. మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం రైతులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కలెక్టరేట్‌కు తరలివచ్చి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ రైతన్నల ఆత్మహత్యల్లో మొదటి స్థానం పులివెందుల ఉందని తెలిపారు. నంద్యాల జిల్లాలో కరువు తాండవించడంతో ప్రజలు బతుకుదెరువుకోసం వలసలు వెళుతున్నా వైసిపి నాయకులకు కనిపించడం లేదని ఏద్దేవా చేశారు. తుంగభద్ర నుంచి కెసి కెనాల్‌కు వచ్చే వాటా 2.8 టిఎంసిల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వాలని, కెసి కెనాల్ పరిధిలోని సాగు చేసుకున్న పంటలకు కూడా నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని కెసి కెనాల్ కింద జొన్న, మినుము, పత్తి, శనగ, మిరప తదితర పంటలు సాగు చేశారని తెలిపారు. అయితే వార బందీ కింద సాగు నీరు ఇస్తున్నా చివరి ఆయకట్టు వరకు రావడం లేదన్నారు. దీనివల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వస్తున్న కెసి కెనాల్ నీరు ఐదు రోజులు కాకుండా పది రోజులు వరకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర వరద నీరు కూడా కెసి కెనాల్‌కే రావాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భూమా బ్రహ్మానంద రెడ్డి, చింతకుంట జాఫర్ రెడ్డి, కాటం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


సాగునీరు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్న రైతులు


సాగునీరు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి అఖిలప్రియ


అన్నదానం ప్రారంభిస్తున్న కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి

అయ్యప్ప దీక్ష నిష్టగా పాటించాలి : కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె రూరల్ : అయ్యప్పస్వామి మాలాధారణ దీక్ష చేపట్టిన స్వాములు ఎంతో నియమనిష్టలతో దీక్షను ఆచరించాలని వైసిపి బనగానపల్లె మండల కన్వీనర్ గురుస్వామి కాటసాని ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి దీక్షను పాటిస్తున్న స్వాముల కోసం దాతల సహకారంతో అన్నదాన శిబిరాన్ని గురుస్వామి కాటసాని ప్రసాదరెడ్డి, వైసిపి అవుకు మండల అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డిలు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అన్నదాన శిబిరం మకరజ్యోతి వరకు ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో యాగంటి పల్లె లక్ష్మీ వెంకటేశ్వర కంకర యూనిట్ యాజమాని మహేశ్వర్ రెడ్డి, మల్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిఎంఆర్ గాలి మద్దిలేటిరెడ్డి, నాగిరెడ్డి, వినాయక రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి : మల్లయ్య

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని జనసేన-టిడిపి సమావేశాల నిర్వహణ, సంప్రదింపుల సమన్వయకర్త మైలేరి మల్లయ్య అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ ంకళ్యాణ్, పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఉమ్మడి జనసేన, టిడిపి కర్నూలు జిల్లా సమన్వయకర్త చింత సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. 2014 నుండి తనతోపాటు జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోతూ, కొత్తగా చేరిన ఇరిగెల రాంపుల్లారెడ్డితో కూడా కలిసి రాబోయే రోజుల్లో జనసేన బలోపేతానికి పాటుపడతానని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, టిడిపి పొత్తులో భాగంగా ఆళ్లగడ్డలో ఎవరికి టికెట్ ఇచ్చినా ఉమ్మడిగా పోరాటం చేసి వైసిపి గెలవకుండా బాధ్యతలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జనసేన నాయకులు నరేంద్ర యాదవ్, వెంకటసుబ్బయ్య, సురేష్, కేశవ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లయ్య

రాష్ట్రాభివృద్ధి కోసం

మళ్లీ సిఎంగా జగనన్ననే ఎన్నుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రామతీర్థం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న నాలుగున్నర సంవత్సర కాలంలో అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల ద్వారా కేవలం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందే వారని తెలిపారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలకు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించి మళ్లీ సిఎంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శివ రామయ్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రామతీర్థం గ్రామ సర్పంచ్ సురేష్ నాయుడు, నాయకులు ఎం.తిమ్మరాజు, ఎం సుబ్బారావు, ఇమామ్ ఖాసిం, పెద్ద మద్దిలేటి, పెద్దరాజు, బాలస్వామి, పకీర్ సాహెబ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ బషీర్ అహ్మద్, బాల మద్దిలేటి, శూలం వెంకటేశ్వర్లు, పాణ్యం నబిసా, నబి రసూల్, చిన్నరాజు, తుపాకుల రాఘవేంద్ర, రామకృష్ణ, రమేష్, సాల్మన్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న

విద్యార్థులు ఆటపాటల్లో పాల్గొనాలి : ఎంపిపి

ప్రజాశక్తి - పాణ్యం

విద్యార్థులు ఆట పాటల్లో పాల్గొనాలని, అప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి హుస్సేన్ బీ తెలిపారు. మంగళవారం బాలల దినోత్సవంలో భాగంగా పాణ్యం జిహెచ్ఎస్ పాఠశాలలో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ఆటల పోటీలు, వ్యాస రచన, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సాయి స్టోన్ క్రషర్స్ యజమాని సాధుల శ్రీకాంత్ రెడ్డి, సద్దల సూర్య నారాయరెడ్డి, ఎంపిపి హుస్సేన్ బి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ కోటయ్య, ఎంఇఒ-2 సుబ్రమణ్యం, మండల అధికారులు, వైసిపి నాయకులు సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, కరుణాకర్ రెడ్డి, పాలం చంద్ర శేఖర్ రెడ్డి, ఎంఆర్సి హరి, రాజశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు


మాట్లాడుతున్న ఎంపిడిఒ, సర్పంచి

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరంలోని సచివాలయం-3లో పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలతో బోర్డును ఎంపీడీవో మధుసూదనరెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి బైరి విజయలక్ష్మి హాజరయ్యారు. కార్యక్రమంలో పిపిపిఆర్డి శ్రీనివాస వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, ఉపాధి ఏపీవో ప్రతాప్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపి రైతు వ్యతిరేక ప్రభుత్వం : ఇరిగెల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వైసిపి రైతు వ్యతిరేక ప్రభుత్వమని జనసేన ఆళ్లగడ్డ తాలూకా నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి విమర్శించారు. మంగళవారంలోని పట్టణంలోని స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆళ్లగడ్డ ప్రాంతంలో ఒకవైపు కెసి కెనాల్, మరోవైపు తెలుగు గంగ ఉన్నా ప్రభుత్వ, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో సాగునీరు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. శ్రీశైలం రిజర్వాయర్లో నీరు ఉన్నప్పుడు వాడుకోకపోవడం అనేది చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైందన్నారు. కెసి కెనాల్‌కు అరకొర నీరు వదలడంతో 25వ లాకు వరకు నీరు వచ్చే పరిస్థితులు కనబడడం లేదన్నారు. 27వ లాకు వరకు నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాగునీటి విషయంలో స్థానిక ఎమ్మెల్యేకు ముందుచూపు లేదన్నారు. గత 20 రోజుల నుంచి తెలుగు గంగ కాలువలో నీరు లేక పంటలు ఎండిపోయాయని తెలిపారు. రైతులకు ఇచ్చే ట్రాన్స్ఫార్మర్ల రేటును భారీ స్థాయిలో పెంచారని, రాబోయే రోజుల్లో బోర్లకు మీటర్లు బిగించి వైసిపి ప్రభుత్వం దోపిడీ చేయాలనుకుంటుందని అన్నారు. రైతులు, ప్రజల తరఫున, జనసేన తరఫున పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు టిడిపి, జనసేన ఒకటయ్యాయన్నారు. ప్రజలు కూడా రాబోయే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇరిగెల రాంపుల్లారెడ్డి


నెహ్రూ వేషధారణలో చిన్నారులు

బాల్యం చాలా విలువైనది

- బాల అకాడమీ రవీంద్ర పాఠశాల ఎంజివి రవీంద్రనాథ్

ప్రజాశక్తి - నంద్యాల

బాల్యం చాలా విలువైనదని, బాలల కోసం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని బాల అకాడమీ రవీంద్ర పాఠశాల ఎంజివి రవీంద్రనాథ్ తెలిపారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంజివి రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత, పాఠశాల గౌరవ సలహాదారురాలు కామేశ్వరి హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ నెహ్రూకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన వారి గురించి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి మొట్ట మొదటి ప్రధాని అని, మహాత్మా గాంధీ అడుగుజాడలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారన్నారు. పాఠశాల గౌరవ సలహాదారురాలు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించి వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

నంద్యాల పట్టణంలో కార్తీక శోభ

- ప్రథమ నందీశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలు మంగళవారం కార్తీక శోభను సంతరించుకున్నాయి. కేదారేశ్వర సమేత ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు ప్రాతఃకాలముందే స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏక వార రుద్రాభిషేకం, అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయానికి ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష రావడంతో దేవదాయశాఖ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆశీర్వచనాలు అందజేశారు. దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఇఒ, ధర్మకర్త మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్‌లో అభివృద్ధి పనులు : చైర్మన్

ప్రజాశక్తి-డోన్

10 కోట్ల 10 లక్షల రూపాయలతో డోన్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మంగళవారం డోన్ పట్టణంలోని 27వ వార్డు నందు సీసీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ చేతుల మీదుగా చేశారు. ఈ సందర్భంగా సప్తశైల రాజేష్ మాట్లాడుతూ డోన్ మున్సిపాలిటీలో వివిధ వార్డుల అభివృద్ధి పనులకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్పెషల్ గ్రాంట్స్ కింద 6 కోట్ల 40 లక్షల రూపాయలు,గడపగడపకు మన ప్రభుత్వం కింద 3 కోట్ల 20 లక్షల రూపాయలు,ఎమ్మెల్యే గ్రాంట్స్ కింద 50 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని తారక రామ నగర్‌లోని 27వ వార్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు స్పెషల్ గ్రాంట్స్ ద్వారా వచ్చిన నిధులు సిఎండిఎఫ్ నుంచి వచ్చినటువంటి 40 లక్షల రూపాయల నిధులతో సిసి డ్రైన్లు సీసీ రోడ్లు సీసీ కల్వర్టులు వేయిస్తున్నామని తెలియజేశారు. మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవతో పట్టణం లోని 32 వార్డులకు 10 కోట్ల 10 లక్షల రూపాయలు స్పెషల్ గ్రాంట్స్ మంజూరు చేశారని తెలియజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొట్రకె హరికిషన్,ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, వార్డు కౌన్సిలర్ వెంకటరాముడు, నంద్యాల జిల్లా బీసీ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, వైసిపి నాయకులు ఎద్దుపెంట వెంకటేష్,మాబు,కాంట్రాక్టర్ గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో ప్రారంభమైన శివసప్త భజనలు

ప్రజాశక్తి - శ్రీశైలం

లోక కళ్యాణ కోసం శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శివసప్తహాభజనలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. స్వామివారి ఆలయ ప్రాంగణంలోని వీరశిరో మండపం లో నంది విగ్రహానికి ఎదురుగా ఈ శివశప్తాహ భజనలు నిర్వహించడం జరుగుతుంది. ఈ భజన కార్యక్రమంలో కర్నూలుకు చెందిన నాలుగు బృందాలు కర్ణాటకకు చెందిన మూడు బృందాలు పాల్గొననున్నాయి. శివ పంచాక్షరి నామంతో ప్రతిరోజు 24 గంటలు రాత్రి పగలు బజరంగ్ నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి పెద్దిరాజు తెలిపారు. అదేవిధంగా స్వామి వారి ఆలయ ధ్వజస్తంభం కంటే ఎత్తు భాగంలో ఆలయ ప్రాంగణంలో ఆకాశ దీపాన్ని వెలిగించారు.

17న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈనెల 17వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖలో మండల అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలతో హాజరు కావాలన్నారు. జడ్పిటిసి, ఎంపీపీ , ఎంపిటీసీలు, సర్పంచులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరు కావాలన్నార. ఆయా శాఖల మండల స్థాయి అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోతే జిల్లా కలెక్టర్ నివేదిస్తామని ఆయన తెలిపారు.

నేటి బాలలతోనే రేపటి దేశ భవిష్యత్తు

5వ పేజీ తరువాయి... ఆకస్మిక తనిఖీ నిచేశారు. గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్, బీడీసీ ఆర్గనైజర్లు యాగంటిపల్లె భాస్కర్ రెడ్డి, విఠలాపురం శివరామిరెడ్డి, కైప మాధవి, మంగంపేట శ్రీనివాసులు, నందవరం రామాంజనేయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** నంద్యాలలోని నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను కరస్పాండెంట్ హలీమా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య తిథులుగా సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి (జనరల్ మెడిసిన్), క్రాంతి కిరణ్ (ఆర్థోపెడిక్)లు హాజరై నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేష ధారణలు అలరించాయి. ఇటీవల జరిగిన పరీక్షలలో, క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అవుకు :** అవుకు పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్ఎం మురళీమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అరుణ కుమారి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నంద్యాల డివిజన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు అమిర్ భాష, గ్రంథాలయ అధికారి అరుణకుమారి, న్యాయవాది షహినా బేగంలు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతతో పాటు బాలల దినోత్సవాన్ని వివరించారు. **కెవి సుబ్బారెడ్డి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు :** పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి హైస్కూల్‌లో హెచ్ఎం ఓబన్న ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అపుస్మ నంద్యాల డివిజన్ అధ్యక్షుడు అమీర్ భాష హాజరయ్యారు. ఉపాధ్యాయులు విజయ్ కుమార్ ఆచారి, రాజ్యలక్ష్మి, రాజ్, ఓబులపతి, విద్యార్థులతో కలిసి ఓబన్న, అమీర్ భాషలు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. **రుద్రవరం :** రుద్రవరంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే మండలంలోని ఆలమూరు గ్రామంలోని తిప్పపై ఉన్న ప్రాథమిక పాఠశాలలో చిరంజీవి సేవా సమితి అధ్యక్షులు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. జనసేన మండల కన్వీనర్ అంజి, సుంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే రుద్రవరంలోని గ్రంథాలయం కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను అధికారి శౌరెడ్డి ప్రారంభించారు. అలాగే ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, గేమ్స్, మ్యూజికల్ షేర్స్, పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. **పాణ్యం :** పాణ్యం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీపీ హుస్సేన్ బి నెహ్రూ చిత్ర పటానికి పూలమాలంకరణ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎంఇఒ కోటయ్య పాల్గొని మాట్లాడారు. సర్పంచి పల్లవి, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ కమలాకర్, ఉప మండలాధ్యక్షురాలు పార్వతమ్మ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్:** బండి ఆత్మకూరు గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో గ్రంథాలయంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎరుకల సంధ్య పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. **మిడుతూరు:** మిడుతూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఎంపిడిఒ నాగాశేషచలం రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పరిమళ, విద్యార్థులు పాల్గొన్నారు. **మిడుతూరు అంగన్వాడి- 1వ కేంద్రం నందు** మండల అభివృద్ధి అధికారి జిఎన్ఎస్ రెడ్డి, సిడిపిఒల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కీర్తిశేషులు బన్నూరు తులసమ్మ వార్షిక సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ పిల్లలందరికీ ఆమె భర్త చంద్రారెడ్డి వారి కుమారులు రవి ప్రకాష్ రెడ్డి పార్థసారథి రెడ్డి పిల్లలు కూర్చోడానికి సిరి చాపలు అన్నం తినే ప్లేట్లు వాటర్ బాటిల్, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, రేణుక, పంచాయితీ కార్యదర్శి సుధీర్, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని నారాయణ స్కూల్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలను నిర్వహించినట్లు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.షాలిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్,ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సప్తశైల సుమిత్ర లు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులకు మీలో కోటీశ్వరుడు అనే క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. క్విజ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడు మంది విద్యార్థులకు సాయి శ్రీ కాలేజీ కరెస్పాండెంట్ మర్రి రమణ ఆర్థిక సౌజన్యంతో పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చిన్నప్పటినుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాల న్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు రాజాసుజాత,శైలజ,మద్దమ్మ, శారద, సరోజమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు. **పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో** ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బా రెడ్డి బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రజాశక్తి దినపత్రిక వారిచే ముద్రించిన చిరుమువ్వలు అనే పుస్తకంను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోనిపౌర శాఖ గ్రంథాలయం కార్యాలయంలో నెహ్రూ జయంతినిగ్రంథాలయ అధికారి ఎం. మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల నవంబర్ 14 నుంచి 20 వరకు గ్రంథాలయంలో వివిధ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేత బహుమతి ప్రధానం చేయబడుతుందన్నారు. **వెలుగోడు :** వెలుగోడు పట్టణంలోని గ్రంథాలయంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలేమాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రావు, గ్రంథాలయ అధికారిని సుమలత గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞానానికి ,విరామకాల సద్వినియోగానికి విశేష జ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలే భాండాగారాలన్నారు. **ఆత్మకూరు :** పట్టణంలోని రైతు సేవ కేంద్రం నందు నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా, ఇబ్రహీం, కలీముల్లా, ఎస్ఎండి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు. **వెలుగోడు :** పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఇమ్మానియేల్ బృందావనం పాఠశాలలో కరస్పాండెంట్ ఫయాజ్ అలి ఖాన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నళిని, ఎంపీపీ ఉర్దూ బాలికల పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్, ఆవాజ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. **ప్యాపిలి :** నెహ్రూ జయంతిని శివ సాయి పాఠశాల నందు నిర్వహించారు. చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సురేష్ మాట్లాడుతూ నెహ్రూ గొప్ప నాయకుడని కొనియాడారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని శ్లోక సిబిఎస్ఇ పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం వారు మాట్లాడుతూ 'నేటి బాలలే రేపటి పౌరులు' అంశంపై సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి డైరెక్టర్స్ కవిత, శ్రీదేవి రెడ్డిలు బహుమతుల ప్రధానం చేశారు. అలాగే సౌత్ జోన్ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా రజత, కాంస్య పతకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జె. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్స్ కవిత రెడ్డి, శ్రీదేవిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాశక్తి బాలల పుస్తకాన్ని ఆవిష్కరించారు. పీతాంబ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గ్రంథాలయంలో..** ఈ గ్రంథాలయ అధికారిని మద్దమ్మ ఆధ్వర్యంలో, **ఎంఈఓ సుభాన్ ఆధ్వర్యంలో..** భవిత భవనంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పి రామకృష్ణ, అరుణ కుమారి, రామకృష్ణ మఠం, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి సీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం నిజాముద్దీన్ హాజరయ్యారు. గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూకు బాలలంటే ఎంతో ఇష్టమని బాలలతో ఎంతో ప్రేమగా ఉండేవాడని అన్నారు. అందుకే ఆయనను చాచా నెహ్రూ అని పిలుస్తారన్నారు. ప్రతి విద్యార్థి ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని, గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు అన్నారు. గ్రంథాలయాన్ని ప్రతి విద్యార్థి సందర్శించి తన విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. పాఠకులు రాముడు గౌడ్, వెంకటేశ్వర్లు, బాల రంగస్వామి రవి, మధుసూదన్ రెడ్డి, బీడీసీ నిర్వాహకులు హరికృష్ణ, కిరణ్ రాజు, సుబ్బరాయుడు, శ్యామ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


నంద్యాల కలెక్టరేట్ : మాస్టర్ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం


రుద్రవరం గ్రంథాలయంలో ..


మిడుతూరు: గ్రంథాలయంలో ..


గెలుపొందిన విద్యార్థులకు నగదునందిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు


ప్రజాశక్తి బుక్ లెట్‌ను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయ బృందం


నందికొట్కూరు టౌన్ : శ్లోకలో బాలల నోత్సవ వేడుకలు


మిడుతూరులో ..


పగిడ్యాలలో.. ప్రజాశక్తి బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న
సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు మంగళవారం నాడు బాలల దినోత్సవం పురస్కరించుకొని మండల లీగల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ విధులు, హక్కులు, బాలికల రక్షణ, సమాజ సేవ, మొదలగు అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వీరభద్రయ్య, వెంకట రాముడు, మద్దయ్య, ఎస్సై వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజ సాయి అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్ నందు నిర్వహించిన నెహ్రూ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, మాణిక్యం, పాఠశాల కరస్పాండెంట్ క్రీస్తు దాసు, హెడ్మాస్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రతి మనిషి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వ వైద్యధికారి వాణిశ్రీ అన్నారు. ఏనుగుమర్రి గ్రామములో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ షుగర్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. అనంతరం 58 జనరల్ ఓపి చూసి బిపి, సుగర్ వంటి దీర్ఘకాళిక వ్యాధులు ఉన్నవారికి మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గౌడ్,ఆరోగ్య కార్యకర్త రంగమ్మ, అమర్, ఆశ గీతాంజలి, నారాయణ పాల్గొన్నారు.


డయాబెటిస్ వ్యతిరేక
దినోత్సవంలో పాల్గొన్న డాక్టర్ వాణిశ్రీ

ప్రతి ఇంటికీ పథకాలు ఇచ్చిన ఘనత జగన్‌దే : వైసిపి


పాములపాడు : వైసిపి జెండాలతో రామలింగేశ్వర రెడ్డి తదితరులు


వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పాములపాడు

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని మండల వైసీపీ అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చెలిమిల్ల గ్రామంలో పల్లెకు వెళ్దాం, జగనే రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సచివాలయ పరిధిలో అందిన పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి అనంతరం గ్రామంలో వైసీపీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాయకులు, అధికారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాలోనే నగదును జమ అవుతున్నాయని వైసిపి ప్రభుత్వంలో ప్రజల సంతోషంగా ఉన్నారని అన్నారు. మళ్లీ జగన్ ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, సచివాలయ కన్వీనర్లు ఇన్చార్జి ఏఎన్ఆర్ నాగరాజు, గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, మద్దూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, రుద్రవరం సర్పంచి రామస్వామి, మిట్ట కందల సర్పంచ్ చింతల నారాయణ, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్, సొసైటీ డైరెక్టర్ గోపాల్, మాజీ సొసైటీ చైర్మన్ ఎల్వి రమణారెడ్డి, నాయకులు జబ్బారు, వెంకటేశ్వర్ రెడ్డి, చలమారెడ్డి, మహానంది రెడ్డి మధుసూదన్ రావు, అంబయ్య, ప్రభాకర్, పుల్లయ్య, దర్గయ్య, ఎల్ల గౌడ్, రామకోటి నాయక్, లక్షల గౌడు, సుంకన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** మండలంలోని గోకవరం గ్రామపంచాయతీలో పల్లెకు పోదాం సమావేశం సర్పంచ్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో మేరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లెకు పోదాం కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు కనిపించకపోవడం నిర్లక్ష్యంలో సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ఉన్నారని పనిచేయని వాలంటీర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలు సంక్షేమ పథకాలను వివరించి, వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్, ఎంపీటీసీ బాలరాజు, నాగంపల్లి సొసైటీ సభ్యులు అచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రజలందరూ మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అన్నారు. చాగలమర్రి గ్రామంలో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధి పనుల వివరాలను బోర్డు ద్వారా ప్రదర్శన చేసి గ్రామ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, గ్రామ ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** ఏ కోడూరు గ్రామ అభివృద్ధికి రూ 27. 69 లక్షల్లో నిధులను ఖర్చు చేయడం జరిగిందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జే రెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు.కోడూరు గ్రామంలోని సచివాలయంలో సర్పంచ్ జ్ఞానాభరణం అధ్యక్షతన జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలను ఎమ్మెల్యే సహకారంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో శిల్పా చక్రపాణి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, జెసిఎస్ అధ్యక్షుడు ముడుమేల పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకట్రాంరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు బూరం శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, సర్పంచ్ షేక్ షబ్బీర్ అహ్మద్, ఏ కోడూరు వైకాపా నాయకులు అయ్యప్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు **నందికొట్కూరు:** బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో 'పల్లెకు పోదాం' నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నందికొట్కూరు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రవి యాదవ్, మండల జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి పాల్గొని ఎపికి జగన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై అవగాహనా కల్పించారు. రవి యాదవ్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఒకరికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీనియర్ నాయకులు, నందికొట్కూరు మండల ఎంపీపీ మురళి కృష్ణ రెడ్డి, జడ్పిటిసి కలిమునిసా, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రాహత్ జబ్బార్, బ్రాహ్మణ కొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు సతీష్ రెడ్డి, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంతరెడ్డి, బ్రాహ్మణకొట్కూరు వైయస్సార్సీపి ముఖ్య నాయకులు శివ రెడ్డి, అశోక్ రెడ్డి, బైరెడ్డి శ్రీధర్ రెడ్డి, సుబ్బన, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** 5వ సచివాలయం పరిధిలోని 19, 23వ వార్డులల్లో నిర్వహించిన 'వార్డుకు పోదాం' నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ కిషోర్, జెసిఎస్ కన్వీనర్ అబూబక్కర్, 19వ వార్డు కౌన్సిలర్ గుర్రాల లక్ష్మి దేవి, 23వ వార్డు కౌన్సిలర్ చెరుకు సురేష్ అధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటి ఇంటికి వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అని ప్రజలకు వివరించారు. వైఎస్ఆర్సిపి జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్ బేగ్, కో ఆప్షన్ సభ్యులు కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు హమీద్, అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి మార్కెట్ రాజు, నాయకులు అబ్దుల్ జబ్బార్, గోవిందా రెడ్డి, ఉపేంద్ర రెడ్డి, లక్ష్మి రెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డి, చింతా విజ్జి, బద్దుల శ్రీకాంత్, శాలి బాషా, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** పేదలకు అందించిన సంక్షేమ పథకాలతో వైసిపి అధికారంలోకి రాబోతుందని వైసిపి మండల కన్వీనర్ బోర మల్లికార్జున రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెట్టి వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రపల్లి గ్రామ సర్పంచ్ సరోజమ్మ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. మొత్తంగా 13కోట్ల 71లక్షల 40వేల 967రూపాయలు గ్రామ సచివాలయం పరిధిలోనే లబ్ది చేకూరాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపాయ సర్పంచ్, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు తెలిపారు రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి గారు సాయి కృష్ణా రెడ్డి,కార్యకర్తలు, గృహ సారథులు సచివాలయం కన్వీనర్ లు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని మూడవ సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' నిర్వహించారు. బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైసిపి జెండాను మాజీ వైస్ ప్రెసిడెంట్ కాజా హుస్సేన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీకృష్ణ, ఇబ్రహీం, బ్రహ్మానాయుడు, కుంచే తిరుమలేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్ , దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.


నందికొట్కూరు : ఇంటింటికి తిరుగుతున్న నాయకులు


నందికొట్కూరు టౌన్ : జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


బండి ఆత్మకూర్ :మాట్లాడుతున్న ఎంపీపీ డి చిన్న సంజీవరెడ్డి


కొత్తపల్లి : మాట్లాడుతున్న జడ్పీటీసీ


ప్యాపిలి : జెండాను ఆవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు


సన్మానం చేస్తున్న పాఠశాల బృందం

రజక పతకం విజేత వెంకటనారాయణకు సన్మానం

ప్రజాశక్తి - ప్యాపిలి

అంతర్జాతీయ స్థాయిలో చైనాలో జరిగిన ఆసియన్ గేమ్స్‌లో రోయింగ్‌లో రజత పతకంలో గెలుపొందిన కొంగణపల్లి వెంకట నారాయణకు శిశు మందిరం పాఠశాల తరుపున ఘనంగా సన్మానం చేశారు. రాబోయే కాలంలో మరిన్ని పథకాలు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు రామాంజి నేయులు, దేవిదయానంద్ సింగ్, పార్థసారథి, రంగనాథ్, పవిత్ర, శాంతి, తనూశా, రామాంజినే యులు,వాసు ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులు మధు, చిన్నారులు పాల్గొన్నారు.